వాహనదారుల కష్టాలకు చెక్

- మిడ్ మానేరు ప్రాజెక్టు లెఫ్ట్ కెనాల్‌పై ఫోర్‌లేన్ బ్రిడ్జి నిర్మాణానికి మోక్షం
- త్వరలోనే పనులు ప్రారంభం



మిడ్ మానేరు లెఫ్ట్ కెనాల్ వంతెనపై వాహనాల రద్దీ

బోయినపల్లి: కరీంనగర్–సిరిసిల్ల ప్రధాన రహదారిలో మండలంలోని వెంకట్రావుపల్లి వద్ద మిడ్ మానేరు ప్రాజెక్టు లెఫ్ట్ కెనాల్‌పై ఉన్న పాత వంతెన స్థానంలో ఫోర్‌లేన్ బ్రిడ్జి నిర్మించేందుకు ఆర్‌అండ్‌బీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు రూ.15కోట్ల అంచనాలతో లెఫ్ట్ కెనాల్ నుంచి కొదురుపాక వరకు జరుగుతున్న ఫోర్‌లేన్ రోడ్డు పనుల్లోనే వంతెన నిర్మాణం జరుగుతుందని ఆర్‌అండ్‌బీ అధికారులు తెలుపుతున్నారు. ఫోర్‌లేన్ రోడ్డు పనులు పూర్తవుతున్న క్రమంలో వెంకట్రావుపల్లి కెనాల్‌పై ఫోర్‌లేన్ బ్రిడ్జికి సంబంధించిన డిజైన్‌ను ఆర్‌అండ్‌బీ అధికారులు ఆమోదించినట్లు తెలిపారు. ఇప్పుడున్న వంతెన స్థానంలో తొమ్మిది మీటర్ల పొడవు సుమారు 20 మీటర్ల వెడల్పులో ఫోర్‌లేన్ బ్రిడ్జి నిర్మాణం పనులు జరగనున్నాయి.

గుంతలమయంగా వంతెన

వెంకట్రావుపల్లి లెఫ్ట్ కెనాల్‌పై గతంలో నిర్మించిన వంతెన ఆనవాళ్లు లేకుండా పూర్తిగా చెడిపోయి గుంతలమయమైంది. నిత్యం ఈ వంతెన మీదుగా ఆర్టీసీ, ప్రైవేటు బస్సులు, ఇసుక, కంకర, మట్టి లారీలు, జీపులు, వ్యాన్లు తదితర వాహనాలు రోజు పెద్దమొత్తంలో వెళ్తుంటాయి. బ్రిడ్జి మొత్తం గుంతలమయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంతలతో అధ్వాన్నంగా ఉన్న బ్రిడ్జిపై ప్రయాణం చేసేందుకు వాహనదారులు సర్కస్ ఫీట్లు చేస్తున్నారు. గతంలోనే పనులు ప్రారంభించాల్సి ఉండగా, రోడ్డు పనులు జరుగుతున్నందున కొంత ఆలస్యం జరిగింది. హైదరాబాద్ ఆర్‌అండ్‌బీ అధికారులు రూపొందించిన డిజైన్‌తో ఇంజినీరింగ్ అధికారులు ఫోర్‌లేన్ వంతెన నిర్మాణ పనులు చేపట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

ఇబ్బంది పడుతున్నాం



వెంకట్రావుపల్లి కెనాల్‌పై గతంలో నిర్మించిన వంతెన పూర్తిగా చెడిపోయింది. గుంతలమయమై బ్రిడ్జి అధ్వానంగా మారింది. కరీంనగర్ వెళ్లాలంటే ఈ దారి గుండానే వెళ్లాలి. బ్రిడ్జిపై ప్రయాణం ప్రమాదకరంగా మారింది. రోజూ వందల సంఖ్యలో వాహనాలు ఈ వంతెనపై రాకపోకలు కొనసాగిస్తాయి. ఫోర్‌లేన్ బ్రిడ్జి పనులు త్వరగా ప్రారంభించాలి.

– నిమ్మ శ్రీనివాసరెడ్డి, దేశాయిపల్లి

త్వరలో ప్రారంభిస్తాం



వెంకట్రావుపల్లి కెనాల్‌పై ఉన్న వంతెన స్థానంలో ఫోర్‌లేన్ వంతెన నిర్మాణానికి ఆర్‌అండ్‌బీ అధికారులు రూపొందించిన డిజైన్ అనుమతులు వచ్చాయి. శివరాత్రి సందర్భంగా వేములవాడ రాజన్నను దర్శించుకునే భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు పనులు చేపట్టలేదు. త్వరలో బ్రిడ్జి పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం.

– ఆర్.సతీశ్, ఆర్‌అండ్‌బీ ఏఈ, బోయినపల్లి

క్లుప్తంగా

చిన్ననాటి స్నేహితురాలికి అండగా..

కోనరావుపేట: చిన్ననాటి స్నేహితురాలికి అండగా నిలిచారు తోటి స్నేహితులు. నిమ్మపల్లి గ్రామానికి చెందిన పెంతల రేణుక భర్త రవి ఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందాడు. ఆమెకు ఒక కుమారుడున్నాడు. చిన్న వయస్సులో భర్తను కోల్పోయిన రేణుకకు 2008–09లో పదోతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు తలా కొన్ని డబ్బులు జమ చేసి రూ.17వేలను శుక్రవారం అందజేశారు. చీకటి మధు, శ్రీనివాస్, దేవేందర్, భాస్కర్, పద్మ, గీత తదితరులు పాల్గొన్నారు.

కార్మికురాలి కూతురి పెళ్లికి పుస్తెమెట్టెలు

ముస్తాబాద్: ముస్తాబాద్ పంచాయతీ కార్మికురాలు నల్ల మల్లవ్వ–అశోక్ కూతురు పూజిత వివాహానికి ఎంపీపీ జనగామ శరత్‌రావు పుస్తెమెట్టెలను శుక్రవారం అందజేశారు. బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, ముక్క మల్లయ్య, శెరయ్య, నందు, రాజు, గణేశ్, వెంకటేశ్ తదితరులున్నారు.

రాగంకుంట కబ్జాను ఆపండి

ముస్తాబాద్: సేవాలాల్‌తండా పరిధిలోని రాగంకుంట కబ్జా కాకుండా ఆపాలని తహసీల్దార్ సురేశ్‌కు రైతులు విజ్ఞప్తి చేశారు. కొంతమంది రాజకీయ నాయకుల అండతో రియల్ వ్యాపారులు రాగంకుంటకు చెందిన 2 ఎకరాలను ఆక్రమించుకుంటున్నారని ఆరోపించారు.

వెంచర్ వివరాలివ్వండి

ముస్తాబాద్: మొర్రాయిపల్లె పరిధి నామాపూర్ శివారులో ఇటీవల వెలిసిన వెంచర్ లేఅవుట్ అనుమతుల వివరాలనివ్వాలని చింతోజు బాలయ్య పంచాయతీ కార్యదర్శికి సమాచార హక్కు చట్టం ద్వారా విజ్ఞప్తి చేశారు. డీటీసీపీ లేఅవుట్ అనుమతులు, ఎన్ని ఎకరాల్లో వెంచర్ అభివృద్ధి చేశారు వంటి వివరాలను అందజేయాలని కోరామని బాలయ్య తెలిపారు.

కార్యవర్గం ఎన్నిక

ఎల్లారెడ్డిపేట: వెంకటాపూర్‌లోని శ్రీషిర్డీ సాయిబాబా ఆలయ కమిటీ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జాగీర్ పర్శరాములు, ఉపాధ్యక్షులుగా కోల నర్సయ్య, మామిండ్ల తిరుపతిబాబు, సల్వాజీ శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శిగా పొన్నాల మల్లారెడ్డి, కోశాధికారిగా వడ్నాల దేవయ్య, మేడిశెట్టి శ్రీనివాస్, సలహాదారులుగా కుమార్, పొన్నాల తిరుపతిరెడ్డి, గుర్రాల రాజు, పొన్నాల బాల్‌రెడ్డి, పోకల సంతోష్, మల్లారపు రాజేశ్, డాక్టర్ సుధాకర్ ఎన్నికయ్యారు.

లోవోల్టేజీ సమస్య పరిష్కారానికి కృషి

గంభీరావుపేట: గ్రామాల్లో లోవోల్టేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని, రైతుల వ్యవసాయానికి అవసరమైన నాణ్యమైన విద్యుత్‌ను అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని మండల సెస్ డైరెక్టర్ గొరిసేని నారాయణరావు అన్నారు. సముద్రలింగాపూర్‌లో లోవోల్టేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నామని రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా.. స్పందించిన సెస్ అధికారులు అదనంగా కొత్త ఫీడర్‌ను ఏర్పాటు చేశారు. శుక్రవారం సెస్ డైరెక్టర్ చేతుల మీదుగా కొత్త ఫీడర్‌ను ప్రారంభించారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

తంగళ్లపల్లి: ఇల్లంతకుంట మండలం జంగారెడ్డిపల్లెలో శుక్రవారం క్రికెట్ పోటీలను ఎంపీపీ వుట్కూరి వెంకటరమణారెడ్డి ప్రారంభించారు. కిసాన్ సెల్ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గంగాధర కిష్టయ్య, గూడ నరేందర్‌రెడ్డి, తూంకుంట్ల సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎలుక స్వామి, పోతరాజు చంటి, తీగల నాగయ్య, సాయి పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వీర్నపల్లి: మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రమేశ్ శుక్రవారం అన్నారు. కొద్ది రోజులుగా సరిహద్దు మండలాల్లో వరుస దొంగతనాలు జరుగుతున్నాయన్నారు. అపరిచితులు కనబడితే 100 నెంబర్‌కు కాల్ చేసి గాని.. లేదా స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై నెంబర్ 8712656376కు సమాచారమివ్వాలన్నారు.

మహిళల రక్షణకే షీటీమ్స్



నారాయణపూర్‌లో మాట్లాడుతున్న అధికారులు

ఎల్లారెడ్డిపేట: మహిళలు, యువతులు ఆకతాయిల వేధింపులకు గురైతే నిర్భయంగా షీటీమ్స్‌ను సంప్రదించాలని షీటీమ్ అధికారులు కోరారు. నారాయణపూర్‌లో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకొచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు. సోషల్‌మీడియా వినియోగించే సమయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా 87126 56425 లేదా డయల్ 100కు సమాచారం అందించాలని కోరారు. స్కూల్ హెచ్‌ఎం ఆకునూరి చంద్రశేఖర్, కుంబాల శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి ప్రారంభం

వేములవాడ: ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ అందిస్తున్న ఉచిత కంటి పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వేములవాడలోని ఎల్వీ ప్రసాద్ నేత్ర విజ్ఞాన సంస్థ కంటి పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించారు. ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుపేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ బింగి మహేశ్ తదితరులు ఉన్నారు.

వేములవాడఅర్బన్: వేములవాడ మున్సిపల్ పరిధి నాంపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. నాంపల్లిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేశ్, పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్, చిలివేరి శ్రీనివాస్, బొజ్జ కనకయ్య, రాగిరి నాగరాజు, నీలం గురువయ్య, సంగెపు శ్రీనివాస్, చిరంజీవి, బొజ్జ భారతి, జడల రవి, కాశ శ్రీనివాస్, తిరుపతి, రాజేందర్, సాగర్, శ్రీనివాస్ తదితరులున్నారు.



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

మొక్కజొన్న పంటలతో దిగుబడులు సాధించాలి



మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

ఎల్లారెడ్డిపేట: రైతులు మొక్కజొన్న పంటలపై దృష్టి సారించాలని, అధిక దిగుబడులు సాధించాలని శాస్త్రవేత్తలు సూచించారు. రాచర్లగొల్లపల్లిలో నర్సింహారెడ్డి అనే రైతు వ్యవసాయ పొలంలో మొక్కజొన్న సిరసంచులను పరిశీలించారు. డాట్‌క్ కరీంనగర్ కోఆర్డినేటర్లు మదన్‌మోహన్‌రెడ్డి, డాక్టర్ ఎం.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. ఆరుతడి పంటలు సాగు చేసి రైతులు అధిక దిగుబడులు సాధించాలన్నారు. పొలాస వ్యవసాయ కళాశాల విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ



చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యం

బోయినపల్లి: తడగొండ, నర్సింగాపూర్ గ్రామాలకు చెందిన ముగ్గురికి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం పంపిణీ చేశారు. తడగొండకు చెందిన నాజాబీ, షేక్ ఖాసీం బీకు షాదీముబారక్, నర్సింగాపూర్‌కు చెందిన కుతాడి రాజేశ్వరికి కల్యాణలక్ష్మి చెక్కులు అందించారు. ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, తహసీల్దార్ పుష్పలత, ఆర్‌ఐలు ప్రభాకర్, బాలయ్య, తడగొండ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి తదితరులున్నారు.

గోదాం నిర్మాణానికి భూమిపూజ

కోనరావుపేట: ధర్మారంలో సింగిల్‌విండో గోదాం నిర్మాణానికి, మరిమడ్లలో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపీపీ చంద్రయ్యగౌడ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాపరామకృష్ణ భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. గ్రామంలో నిర్మించే ఈ గోదాంకు ఎంపీ బండి సంజయ్ తన నిధుల నించి రూ.3లక్షలు, మరిమడ్లలో సీసీ రోడ్డుకు రూ.12లక్షలు, కొలనూర్‌లో సీసీ రోడ్డుకు రూ.12లక్షలు మంజూరు చేశారు. మాజీ సర్పంచ్ మాట్ల అశోక్, కొలనూర్ సింగిల్‌విండో చైర్మన్ సంకినేని రాంమోహన్‌రావు, వైస్ చైర్మన్ కాశవేణి మహేశ్, డైరెక్టర్లు జవ్వాజి దేవయ్య, ఇప్ప రాములు, వెంకటేశ్వర్‌రావు, ఎంపీటీసీలు రేణుక, ఇస్తారి ప్రవీణ్‌కుమార్, బీజేపీ జిల్లా కార్యదర్శులు గోపాడి సురేందర్‌రావు, మిర్యాల్‌కార్ బాలాజీ, గొట్టె రామచంద్రం, కుమ్మరి దిలీప్‌కుమార్, వెలిశాల రవి, ప్రశాంత్, హరిప్రసాద్, మాజీ జెడ్పీటీసీ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఎల్లారెడ్డిపేట: రాచర్లగుండారంలో వివిధ అభివృద్ధి పనులకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య శుక్రవారం శంకుస్థాపన చేశారు. పైపు లైన్, హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించింది. ఎంపీటీసీ వరద బాబు, మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు సుడిది రాజేందర్, చేపూరి రాజేశం, శ్రీనివాస్, మల్లయ్య, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

గంభీరావుపేట: మండల కేంద్రంలో ఎంపీ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ప్రారంభించారు. బరిగెలగూడెంకాలనీ నుంచి ప్రభుత్వాసుపత్రి వరకు సీసీ రోడ్డు నిర్మించనున్నారు. మాజీ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు, బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు గంట అశోక్, రాష్ట్ర నాయకుడు కొక్కు దేవేందర్‌యాదవ్, ఎంపీటీసీ రాజేందర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, మాండ్ల లక్ష్మణ్, రాజిరెడ్డి, కోడె రమేశ్, సత్యనారాయణ, సర్వోత్తం, నాగరాజు, రవి, రాజుగౌడ్, రాజిరెడ్డి, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శుక్రవారం జెడ్పీటీసీ పూర్మాని మంజుల–లింగారెడ్డి భూమిపూజ, ప్రారంభోత్సవాలు చేశారు. నర్సింహులపల్లెలో రూ.5లక్షలతో సీసీ రోడ్డు, రూ.2లక్షలతో బోరు మోటారు ఏర్పాటుకు భూమిపూజ నిర్వహించారు. జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పూర్మాని రాంలింగారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, కాంగ్రెస్ నాయకులు మిరాల శ్రీనివాస్‌యాదవ్, అరెపల్లి బాలు, బొంగరపు జనార్దన్‌రెడ్డి, బొబ్బల మల్లేశం, పరశురాములు, శ్రీకాంత్‌గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.



అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

గంభీరావుపేట: గోరింటాల ప్రభుత్వ ప్రాథమిక, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల వార్షిక వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల వేషధారణలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. జెడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, మాజీ సర్పంచ్ అంజమ్మ, ఎంపీటీసీ అంజిరెడ్డి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మనోహర్, ఏసీజీ వెంకటేశ్వర్‌రావు, అనంతాచార్య, పాతూరి మహేందర్‌రెడ్డి, గంగారాం, సత్యనారాయణగౌడ్, లక్ష్మణ్, బాల్‌రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యాకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో కేకే



సిరిసిల్లలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న కేకే మహేందర్‌రెడ్డి

సిరిసిల్లటౌన్: సిరిసిల్లలోని మదీన మజీద్‌లో జరిగిన ఇఫ్తార్ విందులో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ముస్లిం నాయకులు ఖాజా, ముస్తాఫా, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, సీనియర్ నాయకులు గడ్డం నర్సయ్య, వైద్య శివప్రసాద్, యెల్లె లక్ష్మినారాయణ, బైరినేని రాము తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించండి



డీటీవోకు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

సిరిసిల్లటౌన్: గత విద్యా సంవత్సరానికి సంబంధించిన చిల్డ్రన్స్ ఫీ కన్సెషన్ ఉపయోగించుకోని ఉపాధ్యాయులకు ఈ ఏడాది విద్యా సంవత్సరం అనుమతించాలని టీఆర్‌జీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బుర్ర కృష్ణప్రసాద్‌గౌడ్ కోరారు. ఈమేరకు శుక్రవారం జిల్లా ట్రెజరీ అధికారి నీరజకు వినతి పత్రం అందించి మాట్లాడారు. ఏడాదిగా ఉపాధ్యాయుల జీవిత బీమా మెచ్యూరిటీ, సరెండర్ లీవులు, జీపీఎఫ్ బిల్లులు, మెడికల్ రీయింబర్స్‌మెంటు బిల్లులు, పీఆర్సీ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వెంటనే బిల్లులు మంజూరు చేయాలని కోరారు. నాయకులు పోతుగంటి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

విశారదన్‌పై వ్యాఖ్యలు శోచనీయం

సిరిసిల్లటౌన్: తమ పార్టీ అధినేత విశారదన్‌పై బహుజన సమాజ్‌వాదీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ చేసిన వ్యాఖ్యలు శోచనీయమని డీఎస్పీ నాయకులు అన్నారు. శుక్రవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పరమేశ్వరి, మహారాణి, అంజిబాబు, సురేష్, వెంకటేశ్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీతోనే రాజ్యాధికారం సాధ్యం

ఎల్లారెడ్డిపేట: బహుజనులకు రాజ్యాధికారం బీఎస్పీతోనే సాధ్యమవుతుందని మండల అధ్యక్షుడు లింగాల సందీప్, సీనియర్ నాయకుడు ఎడ్ల రాజుకుమార్ అన్నారు. ఎల్లారెడ్డిపేటలో శుక్రవారం కాన్షీరాం జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. న్యాలకంటి లక్ష్మిరాజం, అందె శ్రీనివాస్, చిరంజీవి, కిషన్, ఈశ్వర్, సాయిచంద్, బాబు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం

ఎల్లారెడ్డిపేట: కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల ఏఐసీసీ ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ కో–ఆర్డినేటర్‌గా భూక్య గజన్‌లాల్‌నాయక్ నియమితులయ్యారు. నియమించినందుకు రాష్ట్ర నాయకులకు గజన్‌లాల్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

తాళం వేసి ఉన్న ఇళ్లలో చోరీ

గంభీరావుపేట(సిరిసిల్ల): భీమునిమల్లారెడ్డిపేటలో తాళం వేసి ఉన్న ఇళ్లలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. జక్కుల మల్లేశం కుటుంబసభ్యులు ఇంటికి తాళం వేసి జనగామకు వెళ్లారు. శుక్రవారం వచ్చి చూసే సరికి ఇంట్లో చోరీ జరిగిందని గమనించారు. ఇంటి తలుపులు తాళం పగులగొట్టి ఇంట్లో ఉన్న రెండు తులాల బంగారు ఆభరణం, రూ.10వేల నగదు ఎత్తుకెళ్లారు. అదే గ్రామానికి చెందిన పొన్నాల శ్రీదేవి, జక్కుల బాలవ్వ, ఖజానబేగం ఇళ్లలోనూ గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు.

మున్నూరు కాపులకు కార్పొరేషన్‌పై హర్షం

బోయినపల్లి: రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయమని మున్నూరు కాపు డెవలప్‌మెంట్ ఫోరం రాష్ట్ర నాయకుడు ఐల శివరామ్ శుక్రవారం పేర్కొన్నారు.

తంగళ్లపల్లి: గంగపుత్ర కార్పొరేషన్ ఏర్పాటుపై మండల ఫిషర్మెన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇటికల మహేందర్ ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి మండల కేంద్రంలో క్షీరాభిషేకం చేశారు. గంగపుత్ర నాయకులు గడప రమేశ్, సందిరి బాలనర్సు, సంగీతం నర్సయ్య, వంగల శివాజీ, ఇటికల మల్లేశం, శ్రీనివాస్, కిషన్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుపై మండల కేంద్రంలో మున్నూరు కాపు పటేల్ సంఘం ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సంఘం మండల అధ్యక్షుడు నంది కిషన్ మాట్లాడారు. నాయకులు బండారి బాల్‌రెడ్డి, వడ్నాల భాస్కర్, సాన రవి, మేగి నర్సయ్య, శ్యామంతుల అనిల్, జవ్వాజి లింగం, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతో గ్రామాల అభివృద్ధి



ప్రొసీడింగ్స్ అందిస్తున్న ప్రతాప రామకృష్ణ

వేములవాడరూరల్: భారతీయ జనతా పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ పేర్కొన్నారు. వేములవాడరూరల్ మండలం చెక్కపల్లికి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ నిధులు కేటాయించగా జిల్లా అధ్యక్షుడు ప్రొసీడింగ్స్ అందజేశారు. చెక్కపల్లిలో రెడ్డి సంఘం, కబడ్డీ క్రీడాకారులకు సింథటిక్ మ్యాట్, పెద్దమ్మ గుడికి నిధులు కేటాయించారు. పార్టీ మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి, ఎంపీటీసీ బాల్‌రెడ్డి, నాయకులు మల్యాల రాజు, సంతోష్‌రెడ్డి, బాబు, వెంకటేశ్, తిరుపతి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

తంగళ్లపల్లి: జిల్లెల్ల ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా పరీక్ష సామగ్రిని పంపిణీ చేసినట్లు మాజీ సర్పంచ్, బీఆర్‌ఎస్ నాయకుడు మాట్ల మధు తెలిపారు. ఎంపీటీసీ చెన్నమనేని వెంకట్రావు, సింగిల్‌విండో అధ్యక్షుడు కోడూరి భాస్కర్‌గౌడ్, నాయకుడు అబ్బాడి అనిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

వీర్నపల్లి: మండల కేంద్రంలో పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమాన్ని పశువైద్య అధికారి రేణుక ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఈనెల 4 నుంచి 29 వరకు పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేస్తామన్నారు. డాక్టర్లు శ్రీనివాస్, లక్ష్మి, గణపతి, విజయ్, పాడి చైర్మన్ లింబాద్రి, సూపర్‌వైజర్ నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన

గంభీరావుపేట: గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించారు. ఆహార పదార్థాల నాణ్యత, వస్తువుల తయారీలో జరుగుతున్న కల్తీని ఏవిధంగా తెలుసుకోవచ్చో వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసు, వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి మనోహర్, అర్థశాస్త్ర విభాగాధిపతి శ్రీనివాస్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఆంజనేయులు, శ్రీవల్లి, శ్రావణ్, ఆదివిష్ణు తదితరులు పాల్గొన్నారు.

ఒడ్డెర సంఘ భవన పనులు ప్రారంభం

గంభీరావుపేట: లింగన్నపేటలో గ్రామ ఒడ్డెర సంఘ భవన నిర్మాణ పనులను శుక్రవారం ప్రారంభించారు. భవనానికి ఎంపీ నిధులు రూ.3లక్షలు మంజూరైనట్లు ఒడ్డెర సంఘ అధ్యక్షుడు బోదాసు స్వామి తెలిపారు. నాయకులు బాలకృష్ణ, పిట్ల ఎల్లయ్య, నర్సింలు, నర్సయ్య, విష్ణు, బీజేపీ నాయకులు గంట అశోక్, కొక్కు దేవేందర్‌యాదవ్, రాజిరెడ్డి, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

బోయినపల్లి: మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో సీపీఎం మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. జిల్లా కమిటీ సభ్యుడు గురజాల శ్రీధర్ మాట్లాడుతూ.. వేసవి కాలంలో మండల కేంద్రానికి వచ్చే వివిధ గ్రామాల ప్రజల దాహం తీర్చేందుకు కూల్ క్యాన్లతో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. హమాలీ కార్మికులు పాత్తూరి నర్సయ్య, సుందరగిరి సంజీవ్, ఆటో యూనియన్ కార్మికులు పర్లపల్లి సుమన్, కన్నం సురేశ్, పర్లపల్లి నాగరాజు, రామంచ సురేశ్ తదితరులున్నారు.

సభ విజయవంతం చేయాలి

వేములవాడరూరల్: ఈనెల 18న నిర్వహించే ప్రధాని మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి అన్నారు. వేములవాడ రూరల్ మండల కార్యకర్తలతో శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్‌కుమార్‌కు మద్దతుగా జగిత్యాలలో సోమవారం నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు వేములవాడ రూరల్ మండలంలోని కార్యకర్తలు తరలిరావాలని కోరారు. వేములవాడ మండల ప్రధాన కార్యదర్శి చెట్టిపల్లి రవికిషోర్, శేఖర్, గ్రామ బూత్ కమిటీ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇన్‌చార్జులు, మోర్చాల అధ్యక్షులు, మండల కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యూపీఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

సిరిసిల్లకల్చరల్: హైదరాబాద్‌లోని రాష్ట్ర మైనార్టీస్ స్టడీ సర్కిల్‌లో యూపీఎస్సీ సివిల్స్ పరీక్ష రాయగోరే మైనార్టీ అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి ఆర్వీ రాధాబాయి తెలిపారు. ఎంపిక చేసిన 100 మందికి శిక్షణ ఇస్తామని అర్హుల ఎంపికలో మహిళలకు 33శాతం కేటాయిస్తామన్నారు. ఈ శిక్షణ పొందగోరే అభ్యర్థులు ప్రవేశ పరీక్ష కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.5లక్షల్లోపు ఉండాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల సాధారణ, ప్రొఫెషనల్ డిగ్రీలు పూర్తి చేసి, ఆసక్తి గల మైనార్టీ అభ్యర్థులు ఏప్రిల్ 12లోపు www.cet.cff.gov.in/tmreir వెబ్‌సైట్ వివరాలు పొందుపరచాలని సూచించారు. ఏప్రిల్ 28న ప్రవేశపరీక్ష నిర్వహించనున్నట్లు మైనార్టీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఎంపీవోను కలిసిన కార్యదర్శులు

తంగళ్లపల్లి: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం బాధ్యతలు స్వీకరించిన ఎంపీవో జోగం రాజును శుక్రవారం మండల పంచాయతీ కార్యదర్శులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. పంచాయతీ కార్యదర్శులు శ్రీధర్‌రెడ్డి, రాజు, రఘువీరారెడ్డి, కృష్ణయ్య, సలీమ్, జనార్దన్, వాణి, మౌనిక, వెన్నెల, హరిత, ఈ–పంచాయతీ ఆపరేటర్లు మధు, సంతోష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

'గల్ఫ్' బాధిత కుటుంబాలకు రూ.5లక్షలు మంజూరు

సిరిసిల్ల: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఇద్దరు గల్ఫ్ బాధిత కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున ఆర్థిక సాయం మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. వేములవాడ నియోజకవర్గంలోని కోనరావుపేట మండలం బావుసాయిపేటకు చెందిన బొడ్డు బాబు డిసెంబర్ 7న గల్ఫ్‌లో మరణించాడు. ఆయన భార్య శిరీషకు రూ.5లక్షల ఆర్థిక సాయాన్ని సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. వేములవాడ మండలం మర్రిపల్లికి చెందిన అరిగల శశికుమార్ డిసెంబరు 19న గల్ఫ్‌లో మరణించాడు. ఆయన భార్య మాధవికి రూ.5 లక్షలు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో ఇద్దరు గల్ఫ్ బాధితులకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం మంజూరైంది. జిల్లా కలెక్టర్ ద్వారా ఈ చెక్కులను బాధితుల కుటుంబాలకు అందనున్నాయి.



అయ్యప్ప ఆలయంలో కుంకుమార్చన

రుద్రంగి: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన అయ్యప్పస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం కుంకుమార్చన, యాగం, హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం విగ్రహ ప్రతిష్ఠాపన తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఆలయ కమిటీ బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.